క్లుప్తంగా

శిల్పారామంలో నృత్య ప్రదర్శన




నృత్య ప్రదర్శన చేస్తున్న భారతి

కాకినాడ రూరల్: సంస్కృతీ సంప్రదాయాల సమాహారం శిల్పారామమని సంస్థ ఇన్‌చార్జి పరిపాలనాధికారి సి.మోహన్‌తేజ అన్నారు. కాకినాడ బీచ్ రోడ్డులోని శిల్పారామంలో వారాంతపు కార్యక్రమంలో భాగంగా కాకినాడ బృందం భారతి సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. పిల్లల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాకినాడ పట్టణ, గ్రామీణ ప్రజలు కుటుంబ సమేతంగా శిల్పారామానికి విచ్చేశారు.

జూదరుల అరెస్టు

కాకినాడ క్రైం: నగరంలోని జగన్నాథపురం స్వప్న థియేటర్ సమీపంలో శనివారం అర్ధరాత్రి పేకాట శిబిరంపై దాడి చేసినట్లు వన్ టౌన్ సీఐ నాగదుర్గారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.22,620 నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

కాకినాడ సినిమాలు



ఆనంద్ సినిమాస్:	చావా, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్, సంక్రాంతికి వస్తున్నాం, తకిట తదిమి తందానా, పుష్ప–2
దేవీ మల్టీప్లెక్స్:	మజాకా, జాబిలమ్మ నీకు అంతకోపమా, ఆగస్త్య, తండేల్
లక్ష్మి:	తండేల్
సత్యగౌరి:	అగస్త్య
తిరుమల:	సంక్రాంతికి వస్తున్నాం
సీఅండ్‌సీ:	రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్
సీఅండ్‌సీ–2:	శబ్దం
శ్రీప్రియ:	తండేల్
పద్మప్రియ:	దిల్ తో పాగల్ హై

మత్స్య ధరహాసం

- సముద్రపు చేపలకు భలే గిరాకీ
- ప్రజల్లో వీడని బర్డ్ ఫ్లూ భయం
- చికెన్ విక్రయాలకు ప్రతికూలం
- మటన్ ధరలు పైపైకి..



కాకినాడ కుంభాభిషేకం రేవు వద్ద సముద్రపు చేపల విక్రయాలు



విక్రయానికి సిద్ధంగా ఉన్న సముద్రపు చేపలు

కాకినాడ రూరల్: సాగర తీర నగరం కాకినాడతో పాటు, పరిసర గ్రామాల ప్రజలకు సముద్రం చేపల ధరలు షాక్ ఇస్తున్నాయి. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. కొన్నిచోట్ల అమ్మకాలు జరుగుతున్నా.. కొనేవారు కరవయ్యారు. అంతేకాదు.. చికెన్ బిర్యానీ, చికెన్ కర్రీలు, తత్సంబంధ వంటకాలపై ప్రతికూల ప్రభావం పడింది. ముఖ్యంగా కస్టమర్లు లేక చిన్నపాటి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు మొదలుకొని హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు వెలవెలబోతున్నాయి. కొందరు వ్యాపారులు ధరలు తగ్గించి విక్రయాలు జరుపుతున్నా, ప్రజల్లో ఇంకా బర్డ్ ఫ్లూ భయం పోలేదు. ఆదివారం వచ్చిందంటే నాగమల్లితోట జంక్షన్ సమీపంలోని ఓ బిర్యానీ సెంటర్‌లో జనం క్యూ కట్టేవారు. కొన్ని రోజులుగా ఒకరిద్దరు కస్టమర్లు మాత్రమే కనిపిస్తున్నారంటే పరిస్థితి ఏ మేరకు దిగజారిపోయిందో అవగతమవుతుంది.

సముద్రపు చేపలపై దృష్టి

ఎక్కువగా ఉడికించి వండిన చికెన్ వంటకాలతో బర్డ్ ఫ్లూ ప్రభావం ఉండదని కొన్నిచోట్ల చికెన్ మేళాలు కూడా నిర్వహించినా ప్రజలు తినేందుకు మాత్రం భయపడుతున్నారు. చికెన్ ధరలు తక్కువ ధరకే లభ్యమవ్వడంతో మాంసాహార ప్రియులు ఎక్కువగా కోడి మాంసం కొనుగోలు చేసేవారు. బర్డ్ ఫ్లూ ప్రభావంతో వారంతా చికెన్‌కు దూరమయ్యారు. మరోవైపు ప్రత్యామ్నాయంగా సముద్రపు చేపలపై మాంసాహార ప్రియులు దృష్టి మరలడంతో వాటికి విపరీతమైన గిరాకీ పెరిగింది. కాకినాడ కుంభాభిషేకం రేవు వద్దకు నగరవాసులతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చేపలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో దుమ్ములపేటకు చెందిన మత్స్యకార మహిళలు చేపల విక్రయం ద్వారా నాలుగు డబ్బులు సంపాదించుకుంటున్నారు. చికెన్ వాడకం ప్రతికూలంగా మారడంతో, చేపల వినియోగంపై ప్రజలు ఆసక్తి చూపడంతో వాటి ధరలు కాస్తంత పెరిగాయి. రొయ్యలు, కోణెం, వంజరం, చందువాలు, సొర తదితర రకాల చేపలను కొనుగోలు చేసేందుకు మాంసాహార ప్రియులు ఉత్సాహం చూపుతున్నారు. చికెన్ వినియోగం తగ్గడంతో మటన్ ధరలూ విపరీతంగా పెరిగిపోయాయి. కిలో మటన్ రూ.వెయ్యి నుంచి రూ.12 వందల వరకు విక్రయిస్తున్నారు.

చేపల వినియోగం పెరిగింది

బర్డ్ ఫ్లూ ప్రభావంతో చికెన్ వాడకం తగ్గడంతో చేపల వినియోగం పెరిగింది. కాకినాడ కుంభాభిషేకం రేవు వద్ద ఆదివారం పెద్ద మార్కెట్‌లా జనాలు వస్తున్నారు. తాజా చేపలు అందుబాటులో ఉండడంతో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

– కె.చంద్రరావు, చేపల వ్యాపారి, కాకినాడ

మటన్ ధరలు పెరిగాయి

చికెన్‌కు బదులుగా మేక మాంసం కొనుగోలు చేద్దామంటే కిలో రూ.వెయ్యికి పైగా అమ్ముతున్నారు. మటన్ కీమా అయితే రూ.1,200 వరకు వసూలు చేస్తున్నారు. మటన్ ధరలు గణనీయంగా పెరిగాయి.

– వై.పద్మరాజు, వినియోగదారుడు, వాకలపూడి

బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు

కాకినాడ, గ్రామీణ ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు. ఇతర ప్రాంతాల్లో కేసులు తగ్గాయి. చికెన్ తినవచ్చు. ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడకడం వల్ల వైరస్ ఉండదు. ప్రజల్లో అపోహలు తొలగించేందుకు పశు సంవర్థక శాఖ అవగాహన కల్పిస్తోంది.

– టీవీ సురేష్, వెటర్నరీ వైద్యుడు, తిమ్మాపురం

ప్రజల్లో దేశభక్తి రగిల్చిన సరోజినీనాయుడు



సరోజినీనాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

బోట్‌క్లబ్: మహిళాభివృద్ధికి పాటుపడిన మహిమాన్వితురాలు సరోజినీనాయుడు అని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అడ్డాల సత్యనారాయణ కొనియాడారు. స్థానిక నాగమల్లితోట వద్ద ఉన్న సత్య దంత వైద్యశాలలో ఆదివారం సరోజినీనాయుడు వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన గొప్ప దేశభక్తురాలైన ఈమె స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించారన్నారు. సరోజినీనాయుడు 1925 డిసెంబర్‌లో కాన్పూర్‌లో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలని, స్వాతంత్ర్య భారతదేశపు తొలి మహిళా గవర్నర్‌గా పనిచేశారన్నారు. జీవితమంతా మానవ సేవకు, దేశసేవకూ అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని నివాళులర్పించారు. మహిళాభివృద్ధికి కృషి చేసిన ఆమె 1906లో మహిళా విద్య అవసరమని దేశ మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఎంతో పాటుపడ్డారన్నారు. జాతి వేరనీ, దేశం వేరనీ, నువ్వు వేరనీ విడిగా ఉండకు, నీకు జరిగితే దేశానికి జరిగినట్టే, దేశం అనుభవించే బానిసతనం నీవూ అనుభవించాల్సిందే అంటూ దేశమంతా తిరిగి దేశభక్తిని నూరిపోసిన మహిళ సరోజినీనాయుడని కీర్తించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు స్వరూప్, శ్రీవల్లీ, సిరాజ్ పాల్గొన్నారు.

సొంత అజెండా వద్దు

- బీజేపీ నేత మధుకర్‌జీ



సమావేశంలో మాట్లాడుతున్న మధుకర్‌జీ

బోట్‌క్లబ్: ఎవరూ సొంత అజెండాతో పార్టీ కార్యక్రమాలు చేపట్టరాదని బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్‌జీ అన్నారు. నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షుల సమావేశం కాకినాడలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మధుకర్‌జీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పని చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాశీవిశ్వనాథరాజు, బిక్కిన విశ్వేశ్వరరావు, వేటుకురి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం



విద్యుద్దీపాలంకరణలో కాకినాడ మెయిన్ రోడ్డులోని జామా మసీదు

కాకినాడ సిటీ: పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శనివారం రాత్రి నెలవంక దర్శనంతో అదే రోజు రాత్రి మసీదుల్లో తరావీహ నమాజును మొదలెట్టారు. పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లింలు ఆదివారం నుంచి చేపట్టారు. ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించినట్లు ముస్లింల విశ్వాసం. ఈ నేపథ్యంలో ఉపవాస దీక్షలతో పాటు, వారు నెలంతా ఖురాన్ పఠనం, ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారు. నెలవంక కనిపించగానే ముస్లింలు పరస్పరం రంజాన్ చాంద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నగరంలోని మసీదులను విద్యుద్దీపాలతో అలంకరించారు. సాయంత్రం మసీదుల్లో ఇఫ్తార్ హంగామా కనిపించింది. కొన్ని మసీదుల్లో తెల్లవారుజామున సహర్‌కు ఏర్పాట్లు చేశారు.



కాకినాడలోని ఓ మసీదులో తరావీహ నమాజ్ చేస్తున్న ముస్లింలు

మేల్ నర్సుపై త్రిసభ్య కమిటీ విచారణ పూర్తి

- కలెక్టర్‌కు సమర్పించనున్న నివేదిక

కాకినాడ క్రైం: కాకినాడ జీజీహెచ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు బేసిక్ మేల్ నర్సు పోలాబత్తిన శ్రీనివాసరావుపై త్రిసభ్య కమిటీ చేపట్టిన విచారణ పూర్తయింది. ఈ విచారణ నివేదికను శనివారం రాత్రి కమిటీ చైర్మన్ అయిన జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారికి సభ్యులు సమర్పించారు. నర్సుల సమస్యల పరిష్కారం కోసం అంటూ శ్రీనివాసరావు జీజీహెచ్‌లో పనిచేస్తున్న 60 మంది నర్సులను తప్పుదోవ పట్టించి, వారి నుంచి ఖాళీ పత్రాలపై సంతకాలు సేకరించినట్టు ఆరోపణలు వచ్చాయి. వారిని నమ్మించేందుకు ఏపీఎన్‌జీవో, నర్సింగ్ అసోసియేషన్, జీజీహెచ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సంఘాలు, వాటి నాయకుల పేర్లు వారికి తెలియకుండా వాడుకున్నట్టు సమాచారం. రిపబ్లిక్ డే అవార్డులకు ఎంపికైన ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను అసభ్య పదజాలంతో అవమానిస్తూ, వారిని ఎంపిక చేసిన సూపరింటెండెంట్, హెచ్‌వోడీలపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసినట్టు ఆరోపణల సారాంశం. జీజీహెచ్‌ను అప్రతిష్టపాలు చేసేలా అసంబద్ధ పోస్టులు పెట్టడంతో పాటు, పలువురు వైద్యులను తాను హ్యూమన్ రైట్స్ సభ్యుడిని అంటూ బెదిరించినట్టు తెలిసింది. ఈ వ్యవహారం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో పాటు, అదే సమయంలో అతడిపై పలు ఫిర్యాదులు అందాయి. దీంతో కలెక్టర్ తక్షణమే విచారణ చేపట్టాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ చైర్మన్‌గా ఫిబ్రవరి 13వ తేదీన త్రిసభ్య కమిటీ ఏర్పాటైంది. దీంతో 15 రోజుల పాటు కమిటీ విచారణ నిర్వహించింది. విచారణ నివేదికను కమిటీ సభ్యులు సూపరింటెండెంట్‌కు సమర్పించారు. ఈ నివేదికను కలెక్టర్‌కు సమర్పించిన తర్వాత, ఆయన ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని అధికార వర్గాలు తెలిపాయి.

గంగా కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి

- హేతువాద సంఘ నేత నార్నె డిమాండ్



విలేకర్లతో మాట్లాడుతున్న వెంకట సుబ్బయ్య

బోట్‌క్లబ్: గంగా నదిలో కాలుష్యాన్ని ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని హేతువాద సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కాకినాడలో భారత హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పరిశోధన కేంద్రాల నివేదికలను ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) ఇచ్చిన నివేదిక ప్రకారం, కుంభమేళా సమయంలో గంగా నదిలో నీటి నాణ్యత తీవ్రంగా క్షీణించిందన్నారు. నీటిలో ఫీకల్ కోలీఫామ్ బ్యాక్టీరియా అనుమతించదగ్గ పరిమితిని మించిపోయి, స్నానం చేయడానికి అపాయకరంగా ఉందని నిపుణులు హెచ్చరించారన్నారు. యూపీ ముఖ్యమంత్రి మాత్రం ఈ విజ్ఞానపూర్వక హెచ్చరికలను కొట్టిపారేయడమే కాకుండా, ఆ నీరు తాగడానికి కూడా పనికొస్తుందని ప్రకటించడాన్ని తప్పుబట్టారు. కుంభమేళా ప్రాంతం చుట్టూ 200 కి.మీ. పరిధిలో నీరు, గాలి, భూమి మొత్తం కలుషితమైందన్నారు. ఈ విషయాన్ని పట్టించుకోకుండా, శాస్త్రవేత్తలను దూషించడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో హేతువాద నాయకులు గ్రంధి నాగేశ్వరరావు, పసుపులేటి దుర్గారావు పాల్గొన్నారు.

రేపు సాయి మందిర వార్షికోత్సవం



సిరిపురంలోని షిరిడీ సాయిబాబా

కరప: మండలంలోని సిరిపురంలో ఉన్న షిరిడీ సాయిబాబా మందిర 24వ వార్షిక వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్టు ధర్మకర్తలు చిక్కాల వీరవెంకట సత్యనారాయణ(దొరబాబు), సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆదివారం ఇక్కడ తెలిపారు. మంగళవారం ఉదయం 5.15 గంటలకు షిరిడీ సాయిబాబాకు కాకడ హారతి, 6 గంటలకు సుప్రభాతం, 7 గంటలకు బాబాకు అభిషేకాలు, 8.30 గంటలకు సామూహిక సాయి సత్య వ్రతాలు, 10 గంటలకు స్వామివారికి చందనోత్సవం జరుగుతాయని వివరించారు. బాబా దర్శనానికి వచ్చే భక్తులకు మహాన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సిరిపురం, కరప, పరిసర ప్రాంతాల భక్తులు తరలిరావాలన్నారు. స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గోకవరం: మండలంలోని భూపతిపాలెం గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరంలో ఐదో తరగతిలో ప్రవేశానికి, ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల్లో ఖాళీల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ బి.రవి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 87126 25028 నంబర్‌లో సంప్రదించాలని చెప్పారు.

ఆలయ భూములను కాపాడుకోవాలి

కొత్తపల్లి: హిందూ ధర్మాన్ని రక్షించుకోవడంతో పాటు, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హిందూ ధర్మ రక్షణ సమితి అధ్యక్షుడు చేదులూరి గవరయ్య అన్నారు. మండలంలోని గోర్సలో ఉన్న పురాతన సీతారామాలయం వద్ద ఆదివారం సమితి సమావేశం నిర్వహించారు. రామాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఆలయం, ఆలయ గోపురం శిథిలావస్థకు చేరాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కోట్ల రూపాయల ఆస్తులున్నా, ఆలయానికి ధూపదీప, నైవేద్యాలకు భారమవుతుందని వివరించారు.

రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు ఫోన్ నెంబర్లు..

ఉమ్మడి జిల్లా అధికారులు, కాకినాడ జిల్లా సబ్ రిజిస్ట్రార్లు

ఉమ్మడి జిల్లా డీఐజీ	బి.శివరామ్	(7093921397)
ఉమ్మడి జిల్లా మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్	జె.జయలక్ష్మి	(7093921417)
కాకినాడ జిల్లా రిజిస్ట్రార్	కె.ఆనందరావు	(7093921399)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్–1	ఆర్.వి .రామారావు	(7093921405)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్–2	పి.ఎస్.వి.ఎస్.ఎస్.వీరభద్రరావు	(7093921406)
సర్పవరం సబ్‌రిజిస్ట్రార్	వి.శ్రీనివాస్	(7093921413)
జగ్గంపేట సబ్‌రిజిస్ట్రార్	సీహెచ్.రమేష్‌బాబు	(7093921404)
పెద్దాపురం సబ్‌రిజిస్ట్రార్	పి.విజయలక్ష్మి	(7093921408)
పత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్	వి.వి.డెనియల్	(7093921410)
సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్	బి.వి.వి సత్యనారాయణ	(7093921412)
పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్	వి.రమాదేవి	(7093921409)
తాళ్లరేవు సబ్‌రిజిస్ట్రార్	పి.శారద	(7093921415)
తుని సబ్‌రిజిస్ట్రార్	టి.సుబ్బారెడ్డి	(7093921416)
కాకినాడ డీఐజీ కార్యాలయంకు సబ్‌రిజిస్ట్రార్	ఆర్.శ్రీనివాసరావు	(7093921398)
కాకినాడ మార్కెట్ అండ్ ఆడిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.శ్రీనివాస్	(9848453534)
కాకినాడ చిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.సునందశ్రీ	(7093921400)

కరప మండల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్నెళ్ల శ్రీనివాసరావు	8688433626	పీఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

పగలు ఉష్ణతాపం.. రాత్రి హిమపాతం



నిర్మానుష్యంగా ఉన్న కరప-కొరిపల్లి రోడ్డు



కరపలో ఉదయం ఏడు గంటలకు కమ్ముకుని ఉన్న పొగమంచు

కరప: మండలంలో ఆదివారం పగటి ఉష్ణోగ్రత వేసవిని మించిపోవడంతో ప్రజలు బేజారవుతున్నారు. పగలు ఎండవేడి, రాత్రి కురుస్తున్న పొగమంచుతో చలి.. ఇలా విచిత్ర వాతావరణంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మహా శివరాత్రితో చలితీవ్రత తగ్గాల్సి ఉండగా, అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ పొగమంచు విపరీతంగా పడుతోంది. పొగమంచుతో కారణంగా వాతావరణం చల్లబడి, తెల్లవారుజామున విపరీతమైన చలి వేస్తోందని వృద్ధులు అంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పగటి ఉష్ణోగ్రత 36 డిగ్రీలకు పైగా నమోదు కావడంతో ఎండవేడిని తట్టుకోలేక మహిళలు, వృద్ధులు అపసోపాలు పడ్డారు. మధ్యాహ్నం 12.30కే దుకాణాలు మూసివేశారు. జన సంచారం లేక రహదారులు కర్ఫ్యూని తలపించాయి. అధిక ఎండకు గృహ ప్రవేశాలు, వివాహాది శుభకార్యాలకు వెళ్లిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది మార్చి ప్రారంభంలోనే ఎండలు ఇంతలా ఉంటే, ముమ్ముందు ఇంకెలా ఉంటాయోనని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఉగాది తర్వాత కత్తెర ఎండలు, ఆ తర్వాత రోహిణి కార్తె తీవ్రత ఎలా ఉంటుందోనని తలచుకుంటేనే భయమేస్తోందని మహిళలు అంటున్నారు. రాత్రి మంచు, పగలు ఎండ వల్ల రబీ చేలుకు అనుకూలంగా ఉండి, పిలకలు తొడిగి, దుబ్బు చేస్తున్నట్టు రైతులు తెలిపారు. ప్రస్తుతం వరి చేలకు వాతావరణం అనుకూలంగానే ఉందని, మంచు, ఎండ వల్ల మామిడి, వరి పంటలకు అంతగా ఇబ్బంది ఉండదని ఎంఏఓ ఏవీ రాజేష్ తెలిపారు.



కర్ఫ్యూను తలపిస్తున్న కరప-రామచంద్రపురం రోడ్డు



జనసంచారం లేక వెలవెలబోతున్న కరప-కాకినాడ రహదారి